జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
గురువారం, మార్చి 5, 2026 పేజీలు: 5

## పదవ తరగతి ఫలితాలు

# మెరుగుపర్చాలి

### -పాఠశాలల నిర్వహణపై ప్రత్యేక దృష్టి
### -కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**గద్వాల మార్చి 04(ప్రజా జ్యోతి ప్రతినిధి)**:పదవ తరగతి ఫలితాలు మెరుగుపర్చడంతో పాటు పాఠశాలల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.బుధవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో పదవ తరగతి పరీక్షల సన్నా హాలు,పాఠశాలల నిర్వహణ అంశాలపై విద్యాశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ఈ నెల 14వ తేదీ నుంచి ప్రారంభమయ్యే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులను పూర్తిస్థాయిలో సిద్ధం చేసి మంచి ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.సి,డి కేటగిరీల్లో

-మిగతా 2లో..

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై అధికారులకు

# దిశా నిర్దేశం

### -ప్రగతి ప్రణాళిక పై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు -జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



2 లో

## బాలికల వసతి గృహంలో

# ఆకస్మిక తనిఖీ

### - మెనూ అమలుపై కలెక్టర్ కఠిన ఆదేశాలు



**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 4 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బీసీ బాలికల సంక్షేమ వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్త ఆకస్మికంగా తనిఖీ చేసి, మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని అధికారులకు స్పష్టం చేశారు.

-మిగతా 2లో..



## టమాట ధర

# ఢమాల్

### -కిలో ధర 4 రూపాయలే - తెంపిన కూలీ డబ్బు కూడా రాని వైనం
### -పెట్టుబడి రాక నష్టపోయిన రైతులు

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై అధికారులకు

# దిశా నిర్దేశం



నాగర్ కర్నూల్ : మార్చ్ 04ప్రజా జ్యోతి
నాగర్ కర్నూల్ జిల్లాలో మార్చి 6వ, తేదీ నుంచి జూన్ 12 వరకు ప్రభుత్వం నిర్వహించనున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతగా నిర్వహించాలని కార్యక్రమంలో
అలసత్వం,నిర్లక్ష్యం ప్రదర్శించిన అధికారులపై కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.
బుధవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ భవనంలో అదనపు కలెక్టర్లు అమరేందర్,దేవ సహాయం,అదనపు ఎస్పి వెంకటేశ్వర్లుతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ
సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర
ప్రభుత్వం ప్రజలకు చేరువయ్యే విధంగా రూపొందించిన ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ప్రతి శాఖ అధికారి
బాధ్యత అని 99 రోజులపాటు చేపట్టనున్న ఈ కార్యక్రమంలో ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు,సేవలు సమర్థవంతంగా అందేలా కృషి చేయాలని,ప్రతి శాఖ తమకు కేటాయించిన లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని, గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు వివిధ
శాఖలలు చెందిన అధికారులు సమన్వయంతో పనిచేయాలని,గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు పరిసరాల పరిశుభ్రతో పాటు ప్రభుత్వ
కార్యాలయాలలో ఉన్న పెండింగ్ ఫైళ్లను క్లియర్ చేయాలని,రోజువారీ నిర్వహించే కార్యక్రమాలను అధికారులు పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు.ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించడం,పెండింగ్ దరఖాస్తులను క్లియర్ చేయడం,అభివృద్ధి పనులను వేగవంతం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సమావేశంలో అధికారులు తమ శాఖల పురోగతిపై నివేదికలు సమర్పించారు.కార్యక్రమాన్ని జిల్లాలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై నమూనాగా నిలిపేలా సమష్టి కృషి చేయాలని ఈ కార్యక్రమ అమలులో ఎలాంటి నిర్లక్ష్యం సహించరాదని,రోజువారీగా నిర్వహించే కార్యక్రమాలపై కలెక్టర్ శాఖల వారీగా అధికారులకు వివరించారు.కార్యాలయాలకు సమయపాలన పాటించి అధికారులు హాజరు కావాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈసమావేశంలోవివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## బాలికల వసతి గృహంలో ఆకస్మిక తనిఖీ



కలెక్టర్ బంగ్లా సమీపంలో ఉన్న వసతి గృహాన్ని బుధవారం పరిశీలించిన కలెక్టర్, కిచెన్ షెడ్, డైనింగ్ హాల్, డార్మిటరీ గదులు, మరుగుదొడ్లు, పరిసర ప్రాంతాలను సందర్శించారు. విద్యార్థినులతో ప్రత్యక్షంగా మాట్లాడి డైట్ ప్రకారం రుచికరమైన, పోషకాహారం అందుతున్నదా అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు.
వసతి గృహంలో సుమారు 250 మంది బాలికలు నివసిస్తున్నారని, అయితే డార్మిటరీ గదులు తగినంతగా లేవని విద్యార్థినులు వెల్లడించారు. దీనిపై స్పందించిన కలెక్టర్ సంబంధిత పంచాయతీ రాజ్ ఈఈతో మాట్లాడి సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.
తాగునీటి నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించిన కలెక్టర్, స్వచ్ఛమైన తాగునీరు అందేలా చూడాలని, నీటిలో పీపీఎం శాతాన్ని తరచూ పరీక్షించాలని సిబ్బందిని ఆదేశించారు. అలాగే బోర్‌వెల్ మరమ్మతులు, సీసీ కెమెరాల వ్యవస్థ, సిబ్బంది పనితీరు తదితర అంశాలపై కూడా వివరాలు తెలుసుకున్నారు. టెన్త్ తరగతి చదువుతున్న విద్యార్థినులు తమ పాఠశాలలో తెలుగు, హిందీ, బయోసైన్స్ ఉపాధ్యాయుల కొరత ఉందని తెలియజేయగా, సంబంధిత శాఖ అధికారులతో చర్చించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ భరోసా ఇచ్చారు. అనంతరం భోజనాన్ని పరిశీలించిన కలెక్టర్, డైట్ మెనూను కచ్చితంగా అమలు చేయాలని, సమయపాలన పాటించాలని, వసతి గృహంలో పరిశుభ్రతను నిరంతరం కొనసాగించాలని సిబ్బందికి కఠిన ఆదేశాలు జారీ చేశారు.

## టమాట ధర ఢమాల్!

ఆరుగాలం కష్టపడి, అప్పులు చేసి పండించిన పంట చేతికి వచ్చే సరికి రైతన్నల ఆశలు అడియాసలయ్యాయి. ఒకప్పుడు కిలో వంద రూపాయల ధర పలికిన టమాట, నేడు కేవలం రూ. 4కే పడిపోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు. కనీసం కోత ఖర్చులకు కూడా డబ్బు రాక, పండించిన పంటను పొలాల్లోనే వదిలేసి, తిరిగి నాగలితో దున్నేయాల్సిన దుస్థితి నెలకొంది. జిల్లాలోని వ్యవసాయ డివిజన్ పరిధిలోని మండలాల్లో ఈ రబీలో రైతులు వందల ఎకరాల్లో టమాట పంట సాగు చేసినట్లు వ్యవసాయ అధికారుల గణాంకాలు చెబుతున్నాయి. పంట సాగుకోసం రైతులు ఎకరాకు 70 నుంచి 80 వేల వరకు అందినకాడల్లా అప్పులు చేసి పెట్టుబడి పెట్టారు. కానీ పంట చేతికందే సమయంలో మార్కెట్‌లో ధరలేక పోవడంతో పెట్టుబడి వచ్చే పరిస్థితి లేకుండా పోతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.కిలోల టమాట బాక్స్‌కు మార్కెట్‌లో ధర రూ.100 చొప్పున పలుకుతుంది. గతంలో అదే బాక్స్‌కు రూ.800 నుంచి రూ.వెయ్యి వరకు ధర వచ్చేదని రైతులు చెబుతున్నారు. ప్రస్తుతం పంట తెంపి అమ్మితే కూలీలకు సరిపడా డబ్బు కూడా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెంపిన పంటను మార్కెట్‌కు తరలించలేక పంటను చేలల్లోనే పారబోసి కలియదున్నుతున్నారు.

### పదవ తరగతి ఫలితాలు

# మెరుగుపర్చాలి



ఉన్న విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని,ముఖ్యంగా గణితం,తెలుగు,హిందీ సబ్జెక్టుల్లో అదనపు శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.గత సంవత్సరాల ప్రశ్నాపత్రాలను సాధన చేయించి విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయాలన్నారు.ప్రతి విద్యార్థి తప్పనిసరిగా పరీక్షలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు తాను స్వయంగా రాసిన "విజయోస్తు"లేఖలను ప్రతి విద్యార్థికి అందజేయాలని తెలిపారు.పాఠశాలల్లో హాజరు శాతం పెంచేందుకు చర్యలు తీసుకోవాలని,ఉపాధ్యాయులు సమయపాలనతో విధులకు హాజరై విద్యా ప్రమాణాలు మెరుగుపరచాలని సూచించారు.పాఠశాలల్లో అమలవుతున్న పీఎం పోషణ్ పథకం వివరాలను నిరంతరం నవీకరించాలని,విద్యార్థుల అపార్ ఐడీ జనరేషన్ పూర్తి చేసి ఆధార్ ధృవీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. కేజీబీవీ,రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్యం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు.మధ్యాహ్న భోజన పథకం అమలులో ఎట్టి పరిస్థితుల్లోనూ ఫుడ్ పాయిజనింగ్ ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.భోజనం తయారీ,పంపిణీ సమయంలో పరిశు భ్రత పాటిస్తూ ఆహార నాణ్యతను కాపాడాలని, వంటశాలలు,పాఠశాల పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూడాలని తెలిపారు.కేజీబీవీ, రెసిడెన్షియల్ పాఠశాలల్లో అనుమతి లేని వ్యక్తులను అనుమతించరాదని స్పష్టం చేశారు.అన్ని మండల విద్యాశాఖ అధికారులు,స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సమన్వయంతో పనిచేసి విద్యార్థుల చదువు,భద్రత,ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు,జిల్లా విద్యాశాఖాధికారి విజయలక్ష్మి,కేజీబీవీ,రెసిడెన్షియల్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులు వంద శాతం పాస్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలి

వనపర్తి: బుధవారం జిల్లా కలెక్టర్ పెద్దమందడి మండల పరిధిలోని వెల్టూరు గ్రామంలో ఉన్న మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గర్ల్స్ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహణ, బోధన విధానం, విద్యార్థినుల విద్యా ప్రగతిపై సమీక్ష నిర్వహించారు. పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారా లేదా అనే విషయాన్ని ఆరా తీశారు. స్లో లెర్నర్స్‌గా గుర్తించిన విద్యార్థినుల వివరాలు తెలుసుకుని, వారికి ప్రత్యేక శ్రద్ధతో బోధన అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థినుల మార్కుల జాబితాను పరిశీలించారు.అనంతరం వంటశాలను తనిఖీ చేసి, స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించారు. విద్యార్థినులకు అందిస్తున్న భోజనాన్ని తనిఖీ చేసి, ఆహార నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలు పాటిస్తున్నారా లేదా అనే విషయాన్ని తెలుసుకున్నారు. విద్యార్థినులతో కలిసి భోజనం చేసి, వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకోవాలని తహసీల్దార్ కు సూచించారు. 10వ తరగతి విద్యార్థినులతో మాట్లాడి రాబోయే పరీక్షలకు సమర్థంగా సిద్ధం కావాలని సూచించారు. కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని ప్రోత్సహించారు. అనంతరం పెద్దమందడి మండల కేంద్రంలోని బీసీ బాలుర వసతి గృహాన్ని సందర్శించిన కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడి అక్కడి సమస్యలను తెలుసుకున్నారు. కాంపౌండ్ వాల్, టాయిలెట్స్ సమస్యపై విద్యార్థులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా పరిష్కరిస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు.



# నీటి ఎద్దడి తీర్చుటకై సర్పంచ్, వార్డు మెంబర్ల కృషి





**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 04( ప్రజా జ్యోతి)**

అప్పిరెడ్డిపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల మరియు గ్రామంలోని వివిధ వార్డులలో నెలకొన్న నీటి సమస్యను తీర్చుటకై ఈరోజు ఉదయం గ్రామ సర్పంచ్ పోలీస్ వెంకటరెడ్డితో పాటు వార్డు మెంబర్లు రాజమూర్ అంజి,జుట్టు బాలకిష్టప్ప,బల్ల అనిల్ గ్రామంలో పాడైపోయిన చేతిపంపు మరియు మోటార్లను మరమ్మతు చేయించి బాగు చేయడం జరిగింది. ప్రధానంగా ప్రభుత్వ పాఠశాల లో ఉన్నటువంటి చేతిపంపు బోరు పాడవడం వల్ల అక్కడున్న విద్యార్థులకు నీళ్ల ఇబ్బంది ఉండడంవల్ల ఈరోజు బాగు చేయించడం జరిగింది. ముఖ్యంగా గత కొన్ని నెలల నుండి ఏడవ వార్డులో నీటి సమస్య ప్రధానంగా ఉండడం వలన వార్డు మెంబర్ రాజమూరు అంజి గ్రామ సర్పంచ్ పోలీస్ వెంకట్ రెడ్డి గారి కృషితో ఈరోజు నూతన కనెక్షన్ ఇప్పించి నేటి సరఫరా అయ్యేటట్టు చేయడం జరిగింది.ఏడవ వార్డు సభ్యులు రాజమూర్ అంజి మాట్లాడుతూ తనపై నమ్మకంతో వార్డు సభ్యునిగా గెలిపించిన ప్రజలకొరకై అహర్నిశలు పనిచేస్తానని,ఏడవ వార్డు అభివృద్ధి కొరకై గ్రామ సర్పంచ్ మరియు వార్డు సభ్యుల సహకారంతో ఎల్లవేళల కృషి చేస్తానని, వార్డులో నెలకొన్న వివిధ సమస్యలను ఒకొక్కటి పరిష్కరిస్తామని అన్నారు.అలాగే గ్రామంలో ఏ రకమైన సమస్యలైనా సరే గ్రామ ప్రజల సహకారంతో అందరం కలిసికట్టుగా పనిచేసి అప్పిరెడ్డిపల్లి గ్రామ అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తామని సర్పంచ్ పోలీస్ వెంకట్ రెడ్డి, ఉపసర్పంచ్ బొంబాయి అంజిలమ్మ అనుమంతు,వార్డు సభ్యులు రాజమూర్ అంజి, జుట్టు బాలకిష్టప్ప,బల్ల అనిల్ అన్నారు.

# కేజీబీవీ పాఠశాలలో విద్యార్థిని ప్రసవం ఘటనపై పూర్తి విచారణ చేపట్టాలి

**ఎస్ ఓ ను ఏఎన్ఎం క్లాస్ టీచర్ ను సిబ్బంది సస్పెండ్ చేయాలి**

**డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పి.శివశంకర్**





**కొల్లాపూర్ మార్చి 4 ప్రజా జ్యోతి**

కోడేరు మండల పరిధిలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం (కేజీబీవీ)లో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని ప్రసవించిన ఘటన పై విద్యార్థి, యువజన సంఘం జిల్లా నాయకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం రోజు ఉదయం కోడేరు లోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ను సందర్శించిన సందర్భంగా భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) జిల్లా అధ్యక్షులు పి.శివశంకర్ ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు మీదే కార్తీక్ లు మాట్లాడుతూ ఈ ఘటన విద్యార్థుల ఆరోగ్య పర్యవేక్షణలో నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు.సంబంధిత ఎస్ఓ మరియు ఏఎన్ఎం క్లాస్ టీచర్ ని సిబ్బంది విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించారని ఆరోపించారు. విద్యార్థులపై సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్లే ఇలాంటి సంఘటన చోటుచేసుకుందని తెలిపారు. ఎస్ ఓ గారు గతంలో కూడా పర్యవేక్షణ లోపం వల్ల రెండుసార్లు సస్పెండ్ అయిన విషయాన్ని వారు గుర్తు చేశారు సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని అనంతరం కేజీబీవీల జిల్లా పర్యవేక్షణ అధికారి శోభారాణి గారికి మెమొరాండం అందజేశారు జిల్లా విద్యాశాఖ అధికారులు పూర్తి స్థాయి విచారణ చేపట్టి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఎస్ఓను తొలగించి సిబ్బందిని సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ సంఘాలు డిమాండ్ చేశాయి ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులకు పి.శివశంకర్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు కార్తీక్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు

## పల్లె దవాఖాన ప్రారంభం



**అలంపూర్/మానవపాడు (ప్రజా జ్యోతి) మార్చి 04:**

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం మానవపాడు మండలం జల్లాపురం గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో పల్లె దవఖాన ను ప్రారంభం చేసిన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు. జల్లాపురం గ్రామంలో ప్రజలకు వైద్యం సేవలు అందుబాటులో లేకపోవడం ముఖ్యంగా పల్లె దవఖాన కు కావలసినటువంటి స్థలము లేకపోవడంతో ఇబ్బంది పడేవారు. లక్కిరెడ్డి కర్ణ సింహారెడ్డి స్థల దాత ధర్మవరం నరసింహ శాంతకుమార్ స్థలమెచ్చి గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందించే విధంగా టైం చేశాడు. రెండు మూడు సంవత్సరాల క్రితం ఈ పల్లె దవాఖాన నిర్మించడం జరిగింది. బుధవారం పల్లె దవఖా ను ప్రారంభించిన ఎమ్మెల్యే విజయుడు అనంతరం ఆయన మాట్లాడుతూ,ప్రతి చిన్న దానికి గ్రామ ప్రజలు పట్టణాలకు వెళ్లి వైద్యం చేయించుకునేవారు అయితే ఇప్పుడు ఆ పరిస్థితి లేదు ఎందుకంటే అన్ని విధాలుగా మీ గ్రామంలో పల్లె దవఖానాలో అన్ని సదుపాయాలు ఉంటాయని మీకు ఎల్లప్పుడు డాక్టర్లు అందుబాటులో ఉంటారు.ఇక పట్టణాలకి వెళ్లకుండా ఇక్కడే వైద్యం చేయించుకోవాలని తెలపడం జరిగింది.ఈ కార్యక్రమములో జిల్లా అడిషనల్ కలెక్టర్ బి. నర్సింగరావు,డిఎంహెచ్ ఓ సంధ్య,డాక్టర్ సిద్ధప్ప, డాక్టర్ రాధిక,ఏ.ఎన్.ఎం. ప్రసన్న కుమారి పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ రెడ్డి.గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# రంగు రంగుల హోలీ పండగ సంబరాలు





**కొల్లాపూర్ మార్చి 4 ప్రజా జ్యోతి**

హోలీ రంగు రంగుల అంగరంగ వైభవంగా కొల్లాపూర్ పట్టణ కేంద్రంలో హోలీ సంబరాల్లో పాల్గొన్న ఎల్లేని సుధాకర్ రావు. హోలీ పండుగను పురస్కరించుకొని కొల్లాపూర్ 17వ వార్డుల్లో ప్రజలతో బిజెపి పార్టీ కార్యకర్తలతో కలసి హోలీ రంగుల సంబరాల్లో బిజెపి నాగర్ కర్నూల్ జిల్లా మాజీ అధ్యక్షులు కొల్లాపూర్ నియోజక వర్గ ఇన్చార్జి ఎల్లేని సుధాకర్ రావు.రంగు రంగుల హోలీ పండుగ పట్టణ ప్రజల జీవితలల్లో ఆనందం ఆరోగ్యం మరియు కొత్త ఉత్సాహాన్ని నింపాలని భగవంతుని వేడుకుంటున్న సుధాకర్ రావు. ప్రతి సంవత్సరం ప్రజల మధ్యనా హోలీ పండగ వేడుకలను జరుపుకున్న అదృష్టం కలిగించినందుకు ప్రజలకు బిజెపి పార్టీ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు..అనంతరం హోలీ ముగిసిన తరువాత సోమశిల కృష్ణానది తీరాన కృష్ణమ్మ తల్లి ఒడి దగ్గరకు చేరుకొని స్నానం ఆచరించి అల్పాహారఝ చేసుకుని హోలీ సంబరాన్ని కార్యకర్తలతో ముగించారు.కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 36 సంవత్సరాల చిన్ననాటి స్నేహితుల హోలీ సంబరాలు



**నాగర్ కర్నూల్ : మార్చ్ 04ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని రామ్ నగర్ కాలనీలో బుధవారం హోలీ సంబరాలు ఘనంగా జరిగాయి.జిల్లా పరిషత్ బాలుర పాఠశాల 1989 బ్యాచ్ కు చెందిన పదవ తరగతి స్నేహితులుసంయుక్తంగా హోలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.గత 36 సంవత్సరాలుగా హోలీ సంబరాలు మిత్ర బృందంతో హోలీ వేడుకలు జరుపుకుంటున్నట్లు వారు తెలిపారు.అనంతరం కుటుంబ సభ్యులు సీట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బాదం పరమేష్,శ్రీనివాసులు,పూరి సుధాకర్,హెచ్.ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

# కేజీబీవీ విద్యార్థిని ప్రసవం బాబు క్షేమం



నాగర్ కర్నూల్ మార్చి 4 ప్రజా జ్యోతి

నాగర్ కర్నూల్ జిల్లాలో సంచలనం సృష్టించిన కేజీబీవీ విద్యార్థిని ప్రసవం ఘటనలు విస్తీ పోయే వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి గ తేడాది పదో తరగతి పరీక్షల సమయంలోనే నిందితుడు నిందితుడు ప్రేమ పేరుతో బాలికను బుట్టలో వేసుకున్నట్లయితే తేలింది బాధ్యులను రక్షించేందుకు విద్యాశాఖలో కొందరు ప్రయత్నిస్తున్నట్లు ఆరు పనులు వస్తున్నాయి ప్రస్తుతం ప్రసవించినస్త్ర బాలిక సుమారు రెండు కిలోల బరువు ఉన్న బాబు ప్రభుత్వాసుపత్రిలో క్షేమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు

# పీహెచ్‌సీని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్







**నాగర్ కర్నూల్ మార్చి 4 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

తాడూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను సమగ్రంగా పరిశీలించి, రోగులకు నాణ్యమైన చికిత్స అందేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా ఔట్‌పేషెంట్ విభాగాన్ని సందర్శించి, రోగులతో నేరుగా మాట్లాడి చికిత్స విధానం, ఔషధాల లభ్యతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం రక్త నమూనా పరీక్షల విభాగాన్ని పరిశీలించి, రోజుకు ఎంతమందికి పరీక్షలు నిర్వహిస్తున్నారో, ఫలితాలు ఎంత సమయంలో అందిస్తున్నారో ఆరా తీశారు.

పరీక్షల నిర్వహణలో ఆలస్యం జరగకుండా చూడాలని సూచించారు. ఆరోగ్య కేంద్రంలోని ప్రసూతి విభాగం, ఇంజెక్షన్ గది, ఔషధ నిల్వ గది తదితర విభాగాలను పర్యవేక్షించిన కలెక్టర్ రోగుల రికార్డులు, హాజరు రిజిస్టర్లు, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. అవసరమైన మందులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, ప్రభుత్వ పథకాల అమలు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. అనారోగ్య సమస్యలతో ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి సమయానికి వైద్యం అందించడమే ప్రాథమిక లక్ష్యమని పేర్కొన్న ఆయన, సిబ్బంది సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని హెచ్చరించారు.జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

# జిల్లా అధికారి డి.పి.ఓ కి వినతి



**గద్వాల,(ప్రజా జ్యోతి) మార్చి:04:**

గ్రామపంచాయతీ కార్మికులకు 4 నెలలు గడుస్తున్న జీతాలు ఇవ్వని ప్రభుత్వం ప్రతినెల 5వ తేదీ కల జీతాలు చెల్లించాలి. గద్వాల జిల్లా గ్రామ పంచాయతీ అధికారిడిపిఓ కి వినతి పత్రం అందజేసిన గ్రామపంచాయతీ కార్మికుల వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సహాయ అధికారి జమ్మిచేడు కార్తీక్ మాట్లాడుతూ.. గద్వాల జిల్లాలో 1100 మంది పైచిలుకు గ్రామపంచాయతీ కార్మికుల జీతాలు వెంటనే విడుదల చేయాలని అన్నారు. ఏడాదికి మూడు జతల బట్టలు సబ్బులు నూనెలు ఇవ్వాలని లేనిపక్షంలో అలవెన్స్ రూపంలో ఇవ్వాలని వారు కోరారు.వయసు మీద పడిందని సాకుతో కార్మికులను మారిస్తే వారి స్థానంలో వారి కుటుంబంలో ఒకరికి అవకాశం కల్పించాలి. రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రతి వర్కర్ కు ఇన్సూరెన్స్ ఐదు లక్షల అమలు చేయాలి ప్రమాద భీమ కింద ఐదు లక్షల ఇవ్వాలని డిపిఓ ని కోరారు.అత్యంత మురికి పని అపరిశుభ్రంత కుడిన పనిని తమ సొంత పనిగా భావించి చేస్తున్నారు.గ్రామ పంచాయితీ వర్కర్ స్ వల్ల గ్రామాలన్ని పరిశు భ్రమయ్యాయి దేశంలోనే తెలంగాణ రాష్ట్రానికి అనేక అవార్డులు వస్తున్నాయని తెలిపారు.అలాంటివి వర్కర్లకు జీవో నెంబర్ 60 ప్రకారం కనీస వేతనం 19వేల రూపాయలు చెల్లించాలని ఇన్సూరెన్స్ సౌకర్యం ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.మల్టీ వర్కర్స్ విధానాన్ని రద్దుచేసికార్మికులకు కావలసిన బూట్లు,గ్లౌజులు,రైన్ కోట్లు,మొదలగు వర్కర్లకు కావలసిన పనిముట్లు ఏర్పాటు చేయాలనీ తెలియజేశారు ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలి అతి తక్కువ వేతనాలు తీసుకుంటాం ప్రభుత్వం మల్టీపర్పస్ విధాన్నాని కాంట్రాక్ట్, ఆవుట్ సోర్సింగ్, నిర్దేశించిన వేతనాల ప్రకారం,రాష్ట్ర ప్రభుత్వమే పి.ఆర్ సి 30%నివేదిక ప్రకారం కనీస వేతనం రు. 19000 ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పి.వై ఎల్,జిల్లా అధ్యక్షుడు బీరెల్లి దానయ్య,తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ జిల్లా నాయకులు.పచ్చర్ల తిమ్మప్ప,గోవిందు, తిమ్మన్న,వెంకటేష్, ప్రవీణ్,పెద్ద తాంద్రపాడు ప్రభుదాస్,తదితరులు పాల్గొన్నారు.

## డబ్బాలు తొలగిస్తే ఉపాధి కోల్పోతాం

### చిరు వ్యాపారస్తులు తాసిల్దార్ కు వినతి.

వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్. మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణంలో ఉన్న డబ్బాలు తొలగిస్తే ఉపాధి కోల్పోతామని చిరు వ్యాపారస్తులు తాసిల్దార్ వరలక్ష్మికి వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా వ్యాపారస్తులు శేఖర్ యాదవ్ ఆశన్న రాఘవచారి రాముడు అక్బర్ మౌలానా సహదేవుడు కాజా యూసుఫ్ లక్ష్మయ్య గ్రామస్తులు వెంకటరెడ్డి కురుమయ్యతో కలిసి వినతి అందిస్తూ మాట్లాడారు.గత కొన్నిఏ సంవత్సరాల కిందట 721 సర్వే నెంబర్ స్థలంలో అప్పటి వీపనగండ్ల తాసిల్దార్ ప్రభాకర్ రావు 20 మంది చిరు వ్యాపారస్తులకు అందరికీ ఒక పక్కన ఉండేవిధంగా ఖాళీ స్థలాలను చేయించారని అప్పటినుంచి డబ్బాల తో చిరు వ్యాపారం నడుపుకుంటూ కుటుంబాలు ఉపాధి పొందుతున్నడం జరుగుతుంది అన్నారు. రెవెన్యూ అధికారులు డబ్బాలు తొలగించాలని ఇటీవల నోటీసులు ఇవ్వడం జరిగిందని డబ్బాలు తొలగిస్తే తమకు ఉపాధి పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు గతంలో గ్రామపంచాయతీకి పనులు కూడా చెల్లించడం జరుగుతుందని గుర్తు చేశారు ప్రస్తుతం కూడా గ్రామపంచాయతీకి పన్నులు చెల్లించే విధంగా ఉంటామని అన్నారు. డబ్బాలు తొలగిస్తే ఆత్మహత్యలు చేసుకోవాల్సి వస్తుందన్నారు రెవెన్యూ అధికారులు పరిశీలించి గ్రామపంచాయతీ జీవనోపాధి కల్పించాలని డిమాండ్ చేశారు.



## చిన్నారుల ఆరోగ్యమే భవిష్యత్ బలం

### 21వ వార్డులో పౌష్టికాహారం,గుడ్ల పంపిణీ



**గద్వాల మార్చి 04(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

21వ,వార్డులోని అంగన్వాడి కేంద్రంలో గురువారం పౌష్టికాహారం,గుడ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.వార్డు కౌన్సిలర్ పులిపాటి వెంకటేష్ చేతుల మీదుగా చిన్నారులకు గుడ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్లు సునీత,శోభలు కౌన్సిలర్‌ను శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు.కార్యక్రమంలో చిన్నారుల పోషణ,ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని కౌన్సిలర్ పేర్కొన్నారు.అంగన్వాడి పిల్లలను కంటికి రెప్పలా చూసుకుంటూ వారి పోషణ సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని టీచర్లు, సిబ్బందికి సూచించారు.ప్రతి నెల ప్రభుత్వం నుంచి వచ్చే పౌష్టికాహారం పిల్లలకు సమయానికి,సక్రమంగా అందేలా చూడాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది,పిల్లలు,స్థానికులు పాల్గొన్నారు.

## వేసవికాలంలో తాగునీటి సమస్య లేకుండా ముందస్తు చర్యలు

### మునిసిపల్ చైర్మన్ రెడ్డి జ్యోతి




**కొల్లాపూర్ మార్చి 4 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ మున్సిపాలిటీ పట్టణ పరిధిలో ఉన్న ప్రజలకు వేసవికాలంలో మంచి నీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్న మునిసిపల్ చైర్మన్ రెడ్డి జ్యోతి. సింగోటం గ్రామం నుండి మిషన్ భగీరథ నీళు వచ్చేటటువంటి మెయిన్ పైప్ లైన్ లీకేజీ కావడంతో స్థలం మార్కెట్ యార్డ్ సమీపము దగ్గర మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ ఉన్నది విషయం తెలుసుకున్న మునిసిపల్ చైర్మన్ రెడ్డి జ్యోతి మునిసిపాలిటీ కాంట్రాక్టర్లు తో కలిసి మిషన్ భగీరథ పైపులైను పనులను మునిసిపల్ సిబ్బందితో లీకేజీ పైపు పనులను చేపిస్తున్న మున్సిపల్ చైర్మన్ రెడ్డి జ్యోతి. కార్యక్రమంలో. వైస్ చైర్మన్ మహమ్మద్ రహీం పాష.కౌన్సిలర్ పసుల సుజాత. కౌన్సిలర్ ఎండి అన్వర్ . పెబ్బేటి శేఖర్.మున్సిపాలిటీ అధికారులు కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థిని ప్రసవం నిందితుడిపై పోక్సో కేసు నమోదు

### డి ఎస్ పి శ్రీనివాసులు



**నాగర్ కర్నూల్ :మార్చి 4 ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో చోటు చేసుకున్న బాలిక ప్రసవం ఘటనలో నిందితుడిని పోలీసులు కటకటాల్లోకి నెట్టారు.వనపర్తి జిల్లాకు చెందిన 16 ఏళ్ల బాలుడితో సదరు విద్యార్థినికి పరిచయం ఉందని,ఆ చనువుతోనే ఆమె గర్భం దాల్చినట్లు పోలీసులు నిర్ధారించారు. బాధితురాలు మైనర్ కావడంతో నిందితుడి పై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపిచడం జరిగిందనిఈ కేసును స్వయంగా తానే విచారణ జరుపు చేస్తున్నట్లు డి ఎస్ పి శ్రీనివాసులు తెలిపారు.

# జడ్చర్ల ఔషధ పరిశ్రమల్లో భద్రతా సంస్కృతికి నూతన దిశ

**– ఘనంగా 55వ జాతీయ భద్రతా వారోత్సవాలు**




**జడ్చర్ల, మార్చి 04, ప్రజా జ్యోతి**

మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలోని ప్రముఖ ఔషధ తయారీ సంస్థలు అయిన అరబిందో ఫార్మా లిమిటెడ్, ఏ. పీ.ఎల్ హెల్త్ కేర్ లిమిటెడ్ యూనిట్లలో 55వ జాతీయ భద్రతా వారోత్సవాలు అత్యంత ఉత్సాహభరితంగా, క్రమశిక్షణతో నిర్వహించబడ్డాయి. పరిశ్రమలలో భద్రతా ప్రమాణాల ప్రాధాన్యతను మరింత బలపరచే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి అసోసియేట్ ప్రెసిడెంట్ -- క్లస్టర్ ఆపరేషన్స్ ఎ.వి.ఎస్. మల్లికార్జున్ ముఖ్య అతిథిగా హాజరై భద్రతా పతాకాన్ని ఆవిష్కరించి వారోత్సవాలను అధికారికంగా ప్రారంభించారు. సంస్థ ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వివిధ విభాగాలకు చెందిన అధికారులు, ఇంజినీర్లు, సూపర్‌వైజర్లు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని భద్రతపై తమ నిబద్ధతను ప్రకటించారు.

ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ పరిశ్రమల అభివృద్ధి, ఉత్పాదకత, నాణ్యత అన్నీ భద్రతతో ముడిపడి ఉన్నాయని స్పష్టం చేశారు. “సురక్షితమైన పని వాతావరణం సంస్థకు మాత్రమే కాదు, ప్రతి కుటుంబానికి రక్షణ కవచం వంటిదని” పేర్కొంటూ, ప్రతి ఉద్యోగి భద్రతను కేవలం నిబంధనగా కాకుండా వ్యక్తిగత బాధ్యతగా స్వీకరించాలని పిలుపునిచ్చారు. తన భద్రతతో పాటు పక్కనున్న సహచరుడి రక్షణపైనా సమాన శ్రద్ధ వహించడం ద్వారా మాత్రమే ప్రమాదరహిత పరిశ్రమ సాధ్యమవుతుందని ఆయన వివరించారు. “విద్యానందించి వారిని భాగస్వాములుగా చేసి, సాధికారత కల్పించడం ద్వారా భద్రతను మెరుగుపరచడం” అనే ఈ సంవత్సరపు జాతీయ భద్రతా వారోత్సవాల థీమ్‌ను విశదీకరిస్తూ, నిరంతర శిక్షణా కార్యక్రమాలు, అవగాహన సదస్సులు, మాక్ డ్రిల్లులు, భద్రతా ఆడిట్లు వంటి చర్యలు సంస్థలో భద్రతా సంస్కృతిని మరింత బలోపేతం చేస్తున్నాయని తెలిపారు.

వారోత్సవాల సందర్భంగా ఉద్యోగుల కోసం ప్రత్యేక భద్రతా అవగాహన శిబిరాలు, అగ్నిమాపక ప్రదర్శనలు, అత్యవసర పరిస్థితుల నిర్వహణపై శిక్షణలు, పోస్టర్ ప్రదర్శనలు వంటి పలు కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించిన విభాగాలు మరియు ఉత్తమంగా వ్యవహరించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేసి ప్రోత్సహించారు. అన్ని విభాగాల సిబ్బంది కలిసి భద్రతా ప్రతిజ్ఞ చేసి, “జీరో యాక్సిడెంట్” లక్ష్యాన్ని సాధించేందుకు సమిష్టిగా కృషి చేస్తామని సంకల్పించారు.

సంస్థ యాజమాన్యం పరిశ్రమలలో సురక్షిత వాతావరణం ఏర్పాటుకు సాంకేతిక పరికరాల వినియోగం, ఆధునిక రక్షణ వ్యవస్థల అమలు, పర్యావరణ పరిరక్షణ చర్యలు, కార్మిక సంక్షేమ పథకాల అమలు వంటి అంశాల్లో నిరంతరంగా చర్యలు తీసుకుంటోందని నిర్వాహకులు వెల్లడించారు. ఉద్యోగుల భాగస్వామ్యంతో భద్రతను సంస్కృతిగా మార్చి, ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవడం ద్వారానే పరిశ్రమలు సుస్థిర అభివృద్ధి సాధించగలవని ఈ వేడుకలు స్పష్టంగా తెలియజేశాయి.

జడ్చర్ల పరిశ్రమల ప్రాంగణంలో నిర్వహించిన ఈ 55వ జాతీయ భద్రతా వారోత్సవాలు కేవలం ఒక వేడుకగా కాకుండా, భద్రతపై అవగాహన పెంపొందించే సమగ్ర ఉద్యమంగా నిలిచాయి. పరిశ్రమలలో ప్రతి క్షణం అప్రమత్తత, ప్రతి చర్యలో జాగ్రత్త, ప్రతి నిర్ణయంలో బాధ్యత అనే సందేశాన్ని అందరికీ చాటిచెప్పిన ఈ కార్యక్రమం భవిష్యత్తులో మరింత సురక్షితమైన, ప్రమాదరహితమైన పనిసంస్కృతికి మార్గదర్శకంగా నిలవనుంది.

## నాగర్ కర్నూల్ జిల్లాలో వరుస నేరాలు

**-ఆందోళన వ్యక్తం చేస్తున్న ప్రజలు**



**నాగర్ కర్నూల్: మార్చ్ 4 (ప్రజా జ్యోతి)**

నాగర్ కర్నూల్ జిల్లాలో గత కొంత కాలంగా  జరుగుతున్న వరుస నేరాలు పట్ల జిల్లా ప్రజలు ఆందోళనకు వ్యక్తం చేస్తున్నారు.కుమ్మెర ఘటన మరువక ముందే కేజీబీవీ విద్యార్థిని ప్రసవించి బిడ్డను డస్టుబిన్ లో వేసిన ఘటన సంచనసంరేపింది.కొల్లాపూర్ కు చెందిన గర్భిణీ మౌనిక భర్త వేధింపుల వల్లే మృతి చెందిందని మౌనిక అక్క పోలీసులకు ఫిర్యాదు చేసింది.బిజినపల్లి గౌరవరం శివారులో కొల్లాపూర్ కు చెందిన జగన్ హత్యకు గురి అయ్యాడు.ఇలా గత నెల గత కొన్ని రోజుల నుండి వివిధ ప్రాంతాలలో జరుగుతున్న వరుస నేరాలకు ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## యంగ్ మైండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం

**-విద్య వాలంటీర్‌కు గౌరవ వేతనం అందజేత**

**-కూరగాయల కృష్ణయ్య జ్ఞాపకార్థంగా రూ.5,000 విరాళం**

చిన్నంబావి, మార్చి 4 (ప్రజాజ్యోతి)చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూర్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో విద్యాబోధకురాలిగా సేవలందిస్తున్న శ్రీవిద్యకు ఫిబ్రవరి నెల గౌరవ వేతనంగా రూ. 5,000/-లను అందజేశారు. ఈ మొత్తాన్ని కొప్పునూర్ గ్రామ వాస్తవ్యులు, యంగ్ మైండ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు దేవరపోగు వెంకటరమణ తన తండ్రి కూరగాయల కృష్ణయ్య జ్ఞాపకార్థంగా బుధవారం అందించారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో శ్రీవిద్య చేస్తున్న సేవలను అభినందిస్తూ ఈ సహాయం అందించినట్లు వెంకటరమణ తెలిపారు. విద్యార్థుల శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేస్తున్న వాలంటీర్లకు ఇది ప్రోత్సాహకరమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అనుకలి శివరాముడు మాట్లాడుతూ,విద్యాబోధన సక్రమంగా సాగేందుకు సహకరిస్తున్న దేవరపోగు వెంకటరమణకు కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయులు మధు తదితరులు కూడా విద్యార్థుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.గ్రామంలో విద్యాభివృద్ధికి సామాజిక బాధ్యతతో ముందుకు వస్తున్న దాతలను స్థానికులు అభినందించారు.



## కుక్కలు అడ్డుగా రావడంతో ... ద్విచక్రవాహనం అదుపుతప్పి ప్రమాదం తలకు తీవ్ర గాయం

**చిన్నంబావి, మార్చి 4 (ప్రజాజ్యోతి)**

చిన్నంబావి మండల పరిధిలోని పెద్దమారూర్ గ్రామానికి చెందిన అనుకలి నరసింహ, శాంతిప్రియ దంపతులు ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. మండల కేంద్రం సమీపంలో అకస్మాత్తుగా కుక్కలు గుంపుగా రోడ్డుకు అడ్డంగా రావడంతో వారు ప్రయాణిస్తున్న ద్విచక్రవాహనం కుక్కలను ఢీకొని అదుపుతప్పి కింద పడ్డారు.ఈ ప్రమాదంలో శాంతిప్రియ తలకు తీవ్ర గాయం కావడంతో స్థానికులు వెంటనే స్పందించి ప్రథమ చికిత్స అనంతరం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికు తరలించారు. అక్కడ వైద్యులు అత్యవసర చికిత్స అందించి పర్యవేక్షణలో ఉంచగా, ఆరోగ్యం క్రమంగా మెరుగుపడింది. చికిత్స అనంతరం ఆమెను డిశ్చార్జ్ చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.అనుకలి నరసింహ మాట్లాడుతూ, చిన్నంబావి కస్తూర్బా పాఠశాలలో చదువుతున్న తమ కుమార్తెను చూసేందుకు వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుందని తెలిపారు. రోడ్డుపై నిర్లక్ష్యంగా తిరుగుతున్న కుక్కల కారణంగా ప్రమాదం జరిగినట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ప్రమాదం జరిగిన వెంటనే పెద్దమారూర్ గ్రామ ఉపసర్పంచ్ మూగి నరేష్ యాదవ్ స్పందించి బాధితులను హైదరాబాద్‌కు తరలించడంలో కీలక పాత్ర పోషించారు.  అదేవిధంగా మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ బిళ్ళకంటి విద్యాసాగర్ రావు ఆసుపత్రి వైద్యులతో సంప్రదించి తగిన చికిత్స అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు రూ.5 వేల ఆర్థిక సహాయం అందించారు. గ్రామస్తులు కూడా బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. రహదారులపై తిరుగుతున్న వీధికుక్కల నియంత్రణకు సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



# ఇసుక డంపుతో పాటు హిటాచి, ట్రాక్టర్ సీజ్

**-రాత్రి వేళల్లో అక్రమ ఇసుక రవాణాపై నిఘా పెంచిన తహసిల్దార్ సురేష్**

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మార్చ్ 04 (ప్రజా జ్యోతి): అమ్మపల్లి గ్రామ శివారులో పెద్దవాగు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా హిటాచి సహాయంతో ట్రాక్టర్ల ద్వారా వాగు నుండి అక్రమంగా ఇసుకను తరలించి ఇసుక డంపు చేసిన విషయాన్ని తెలుసుకున్న మాగనూరు తాసిల్దార్ సురేష్ మైనింగ్ ఇన్స్పెక్టర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ కు సమాచారం అందించగా నిలువ చేసినటువంటి సుమారు 10 ట్రాక్టర్ల ఇసుక, హిటాచి ఒక ట్రాక్టర్ ను సీజ్ చేసినట్లు తెలిపారు.

నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గంలోని మాగనూరు మండలం అమ్మపల్లి గ్రామ శివారులో రాత్రి వేళల్లో పెద్దవాగు నుండి హిటాచితో అక్రమంగా ట్రాక్టర్లలో ఇసుకను తరలించి డంపు చేసి టిప్పర్లలో పెద్ద మొత్తంలో ఇసుకను తరలించి అక్రమార్కులు కాసుల మూటకట్టుకుంటున్నారని అమ్మపల్లి గ్రామ ప్రజలు తాసిల్దార్ సురేష్ కు ఫిర్యాదు చేయగా తాసిల్దార్ మైనింగ్ ఇన్స్పెక్టర్,రెవెన్యూ ఇన్స్పెక్టర్లను పంపించి అక్రమంగా డంపు చేసిన ఇసుకతో పాటు పక్కనే అనుమానస్పదంగా ఆగి ఉన్న ఖాళీ ట్రాక్టర్ ను ఒక హిటాచిని సీజ్ చేసి పోలీసులకు అప్పగించినట్లు తెలిపారు.  రాత్రి వేళల్లో ఎలాంటి అనుమతులు లేకుండా వాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న నేపథ్యంలో ఇకపై ఎలాంటి అక్రమ తరలింపు జరగకుండా వాగు వద్ద రెవెన్యూ సిబ్బందికి నైట్ డ్యూటీలు వేసినట్లు తాసిల్దార్ తెలిపారు.

